
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం, మార్చి 5 2024 పేజీలు 07







# యదేచ్ఛగా భూకబ్జాలు




**గన్నేరువరం మార్చి 4 (ప్రజా జ్యోతి) : ఎంతో విలువ చేసే భూమి నీ దర్జాగా కబ్జా చేసు కోవడమే కాకుండా ఆ భూమిని ఎలాగైనా దక్కించుకోవాలంటూ కొందరు భూకబ్జా దారులు విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. ఆ భూమి ప్రభుత్వం ఇచ్చిందని దర్జాగా వేరే వారి భూమిని కబ్జా చేసుకుని భూమిని సొంతం చేసుకోవాలని చూస్తూ పలు కోర్టులలో న్యాయవాదులను తప్పుదోవ పట్టిస్తూ అసైన్డ్ భూములను దక్కించుకోవ డానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.**

**వివరాల్లోకి వెళితే**

కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం గునుకుల కొండాపూర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి రాజారామ్ తండ్రి రామచంద్రం నిరుపేద కుటుంబానికి చెందిన వారు అతనికి 284/ జి అనే సర్వే నెంబర్ గల నాలుగు ఎకరాల 20 గుంటల భూమిని అప్పటి ప్రభుత్వం 1969 లో పంపిణీ చేసింది. ఇందులో భాగంగా తాళ్లపల్లి రాజారాం పేరుమీద 1969 నుండి మొదలుకొని 2010- 11 వరకు పహాని పుస్తకంలో ఉన్నాడు. ఏ నేపథ్యంలో ఆన్లైన్ అయిన తర్వాత 2010- 2011 నుండి ఇప్పటివరకు అతని పేరు మీద ధరణిలో ఉన్నాడు. ఇదిలా ఉంటే కొన్ని రోజులు రాజారాం పలు రకాల పంటలను పండించు కుంటూ జీవనం కొనసాగించాడు. విధి వశాత్తు ఈ ప్రాంతంలో కరువు తాండ వించడంతో రాజారామ్ కొన్ని రోజులు తన పంటను పండించుకోకపోవడంతో అది గమనించిన మిగతా 2లో..

## సెస్ లో అవినీతికి తావు లేకుండా చర్యలు తీసుకోవాలి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**సిరిసిల్లలో గృహ జ్యోతి కార్యక్రమం ప్రారంభించిన ప్రభుత్వ విప్ 'ఆది'**



సిరిసిల్ల, మార్చి 4, (ప్రజాజ్యోతి):పేద ప్రజల కళ్ళలో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్, వేముల వాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం సిరిసిల్ల పట్టణంలోని సెస్ కార్యా లయంలో ఏర్పాటు చేసిన గృహజ్యోతి పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై,పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తామని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో అధికారంలో రాగానే పేదల సంక్షేమం కొరకు,ఇప్పటికే పలు గ్యారంటీలను మిగతా 2లో..



## ఘర్షణలో యువకుడి హత్య

మల్యాల, మార్చి 4 (ప్రజాజ్యోతి) : మల్యాల మండలం తక్కళ్లపెల్లిలో గ్రామంలో పట్టపగలే సోమవారం యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పెగడపల్లి గ్రామానికి చెందిన మహేష్ అనే యువకుడు తక్కలపెల్లి గ్రామా నికి చెందిన యువతీతో గత కొంతకాలంగా ప్రేమ వ్యవహారంలో గొడవలు జరుగుతు న్నాయి సోమవారం మహేష్ మధ్యాహ్నం తక్కలపల్లి లోని యువతీ ఇంటికి వెళ్లగా యువతి కుటుంబ సభ్యులు మహేష్ తో వాగ్వాదానికి దిగారు గొడవ కాస్త తీవ్ర ఘర్షణకు దారి తీయగా మహేష్ కత్తితో యువ తి తల్లి,తాతపై దాడికి దిగాడు యువతి కు టుంబ సభ్యులంతా ముకుమ్మడిగా మహేష్ పై దాడి రాళ్లతో కొట్టి చంపారు.స్థానికులు పోలీ సులకు సమాచారం అందించడంతో ఘట నా స్థలానికి చేరుకు న్న పోలీసులు మృత దేహాన్ని జగి త్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జిల్లా డిఎస్పి సిఐ నీలం రవి సంఘటన స్థలాన్ని పరిశీ లించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రేమ వ్యవ హారమా ఇంకేమైనా కారణా లతో హత్య జరిగిందా అన్న విషయాన్ని అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తామని ఎస్సై అబ్దుల్ రహీం తెలిపారు వివరాలు తెలియాల్సి ఉంది.

## ఉపాధి కల్పన ప్రాధాన్యత అంశంగా
# ప్రభుత్వం చర్యలు

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలి**
**సీఎస్ఆర్ నిధులతో చేపట్టిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్**

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మార్చి- 04: ఉపాధి కల్పన ప్రధాన అంశంగా ప్రభుత్వం చర్యలు తీసు కుంటుందని, అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగించు కుంటూ ప్రజలకు మరింత ఉపాధి అవకాశాలు లభించేలా చర్యలు చేపట్టామని జిల్లా కలెక్ట ర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో యూనియన్ బ్యాంక్ సిఎస్ఆర్ నిధులతో మహిళా సంఘాలకు చేపట్టిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. యూనియన్ బ్యాంక్ సిఎస్ఆర్ నిధులతో జిల్లాలో మహిళా సంఘాలలో కుట్టు మిషన్ శిక్షణ మిగతా 2లో..



# యదేచ్ఛగా భూకబ్జాలు

మొదటిపేజీ తరువాయి..
ఆ పక్కనే ఉన్న కొందరు భూకబ్జాదారులు. ఈ భూమి మీద కన్నేసి ముగ్గురు వ్యక్తుల రూపంలో అనగా చింతల వీరయ్య,చింతల చంద్రయ్య,చింతల కొమురయ్య లు 284/ జి అనే సదరు భూమిని కబ్జా చేసుకుని యదేచ్ఛగా సాగు కొనసాగిస్తున్నారు. 1979లో వీళ్లు కరీంనగర్ సబ్ కోర్టులో అక్కడ లేని రాజారాం స్థానంలో వేరే వ్యక్తిని పెట్టి అక్రమంగా కోర్టు డిగ్రీ తీసుకున్న చింతల వారు, తప్పుడు డిగ్రీలు పొందినారు. 1970 లోనే దొంగ డిగ్రీ పొందిన చింతల వాల్లు ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లి ఎందుకు పహానిలోకి ఎక్కలేదని, ఎందుకు పాస్బుక్ ను తీసుకోలేదని, రాజారాం కుటుంబ సభ్యులు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా గత ముఖ్యమంత్రి కేసీఆర్ 2014లో ధరణి పోర్టల్ లో ఏమైనా మార్పులు చేర్పులు మార్చుకునేది ఉంటే మార్చుకోవాలని సౌకర్యాలు కల్పించినప్పటికీ ధరణిలో ఎందుకు మార్పు చేసుకోలేదని తాళ్లపల్లి వారసులు పేర్కొంటున్నారు. తాళ్లపల్లి రాజారామ్ అను వ్యక్తి పేరు మీద పహానిలో ధరణిలో ఉన్నాడు కాబట్టి ఇట్టి విషయాన్ని గ్రహించిన భూకబ్జాదారులు అనేక విధాలుగా జాప్యం చేస్తూ కొన్ని రోజులుగా అక్రమంగా రాజారాం భూమిని దున్నుకుంటున్నారు. ఇందులో భాగంగా రాజారాం కుటుంబీకులు విరాసత్ చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని తెలుసుకున్న చింతల వారు తప్పుడు దృవపత్రాలతో ఇటు అధికారులను అటు కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నట్లు వారు ఆరోపిస్తున్నారు ..

### అసైన్డ్ భూములు ఆక్రమించిన... కొనుక్కున్న

అసైన్డ్ భూములను ఆక్రమిస్తే ఆరేళ్లు జైలు శిక్షకు గురికావలసి ఉంటుంది. సదరు భూమిని ఎవరు కొనరాదు,అమ్మరాదు  కేవలం లబ్ధిదారు వారసులే అనుభవించే హక్కు ఉంటుంది. ఆ భూమిని అమ్మ రాదని పిఓటి చట్టం 1970లో స్పష్టం చేసింది. భూములను ఎవరైనా ఆక్రమించిన కొనుగోలు చేసిన ఆరు నెలల జైలు శిక్ష తప్పదని అసైన్డ్ భూముల బదులాయింపు నివేదిక చట్టం పి ఓ టి 1977 స్పష్టం చేస్తున్నది. ఒకవేళ ఎవరైనా అసైన్డ్ భూములను కొన్నట్టు తెలిస్తే కోర్టుకు తెలిసిన ఎవరైతే అక్రమాలు కొనసాగిస్తే శిక్షార్వాహం అవుతుంది. ఇందుకు కోర్టు గరిష్టంగా ఆరు నెలల వరకు జైలు శిక్ష లేదా రెండు వేల రూపాయలు వరకు జరిమానా లేదా రెండు శిక్షలు కలిపి ఒకేసారి వేయవచ్చు




### హైకోర్టు నుండి తప్పుడు డిగ్రీ తీసుకువచ్చి మోసం చేస్తున్న భూకబ్జాదారులు

తాళ్లపల్లి రాజారాం కు చెందిన 284/జి అనే అసైన్డ్ భూమిపై వారసులు పోరు కొనసాగిస్తున్న తరుణంలో మళ్లీ 1979 లో కరీంనగర్ సబ్ కోర్ట్ లో తెచ్చుకున్న తప్పుడు కోర్ట్ డిగ్రీ తరహాలో మళ్లీ నేడు హైకోర్టు నుండి అదే తప్పుడు సలహా డిగ్రీ తీసుకువచ్చి అటు జిల్లా కలెక్టర్ ని ఇటు ప్రజలను అలాగే ఈ భూమిలో ఉన్న కొందరు భూ బాధితులను రాజకీయ అండదండలతో బెదిరిస్తూ అధికారం సైతం తమ గుప్పెట్లో ఉంచుకున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉంటే అప్పటి కలెక్టర్, సబ్ కలెక్టర్లు కూడా టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా భయపడి తప్పుకున్నట్లు తెలిసింది. ఇది ఇలా ఉంటే గన్నేరువరం ఎం ఆర్ ఓ కార్యాలయంలో గతంలో బదిలీ అయిన ఓ ఎమ్మార్ో అధికారి అండదండలతో ఇంకా ఈ తతంగం జరుపుతున్నట్లు తెలిసింది.

### మాభూమిని మాకు ఇప్పించండి సారు

అయ్యా కలెక్టర్, అయ్యా సబ్ కలెక్టర్, అయ్యా ఎమ్మార్వో.. గన్నేరువరం మండలం గునుకుల కొండాపూర్ లో గల 284/ జి అనే భూమి తాళ్లపల్లి రాజారాంకు చెందిన భూమిని అతని కుమారులమైన మాకు విరాసత్ చేయమని మేము కలెక్టర్ లాగిన్ కు పెట్టుకుంటే అప్పటి కలెక్టర్ గారు మా మీద ఎం పగ పెట్టుకున్నారో  తెలియదు కానీ,విరసత్ చేయకుండా పోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం ఏంటి, అన్యాయం ఏంటి, అన్ని గమనించి ఈ సత్యమైన కాంగ్రెస్ పాలనలో సత్యంగా పనిచేస్తారని అధికారులను కోరుకుంటున్నాం. ఇదిలా ఉంటే అప్పుడు ఈ ప్రాంతమంతా కరువు ప్రబలించి ప్రజలు ఇబ్బందులకు గురైన సందర్భంలో మా కుటుంబం కూడా ఇబ్బందులకు గురై వేరే పట్టణానికి వలస వెళ్లి రావడం జరిగింది. ఇందులో భాగంగా మా తండ్రిగారు అనారోగ్యంతో మృతి చెందగా మా తల్లిగారి ఇటీవలే ఈ భూమిపై బెంగపెట్టుకొని మృతి చెందారు కావున ఇప్పుడు ఈ ప్రాంతంలో నీళ్లు, కాలువలు చెరువులు నిండి భూములు సస్యశ్యామలవుతున్నాయి.  మా భూమిని మాకు విరాసత్ చేసి పాసుబుక్కుని ఇచ్చినట్లయితే మా భూమిని మేము సాగు చేసుకుంటామని ఈ సందర్భంగా సవినయంగా వేడుకుంటున్నాం. మా భూమిని కబ్జా చేసిన వారిని మా భూమి నుంచి తొలగించాలని మిమ్ములను సవినయంగా వేడుకుంటున్నాం.

**- తాళ్లపల్లి రాజారామ్ వారసులు**
**తాళ్లపల్లి రాజా గౌడ్ -తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్**



# బావిలో పడ్డ చుక్కల దుప్పి

**నీటి కోసం జనావాసాల్లోకి వన్యప్రాణులు**
**నీటి తొట్టెల ఏర్పాటును మరచిన అటవీశాఖ అధికారులు**

కొనరావుపేట మార్చి 4 (ప్రజాజ్యోతి): దాహం తీర్చుకోవడానికి వచ్చిన ఒక చుక్కల దుప్పి నీళ్లు లేని వ్యవసాయ బావిలో పడిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో చోటుచేసుకుంది. గమనించిన రైతు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో వారు దానిని సురక్షితంగా బావిలో నుండి బయటకు తీసి అడవిలోకి వదిలిపెట్టారు. వేసవికాలం సమీపించిన తరుణంలో జంతువులకు అడవిలో నీరు దొరకక జనావాసాల్లోకి వస్తున్నాయని, వన్యప్రాణుల దాహార్తిని తీర్చడం కోసం అటవీశాఖ అధికారులు నీటి తొట్టెల ఏర్పాటు చేయకపోవడంతోనే జంతువులు ప్రమాదాలకు గురవుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు స్పందించి జంతువుల దాహం తీర్చడానికి అడవులలో నీటి తొట్టెలను ఏర్పాటు చేయాలని అన్నారు.

# మహాశివరాత్రిపై సమీక్ష సమావేశం



వేములవాడ, మార్చి 4, (ప్రజాజ్యోతి): వేములవాడశ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మాహాశివరాత్రి జాతర ఉత్సవాలు పురస్కరించుకొని కరీంనగర్ జోనల్ ఈడి వినోద్ కుమార్ కరీంనగర్, వరంగల్ నిజామాబాద్, నిర్మల్ అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.  జాతర సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చలువ పందిళ్ళు, వైట్ పాండాలు, తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి, భక్తులకు సురక్షిత ప్రయాణం అందించాలని ఆదేశించారు.  జాతర జరుగు ఏడవ తేదీ నుండి 9వ తేదీ వరకు రోజుకు 400 బస్సులు చొప్పున 15 డిపో ల పరిధిలో నడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ కరీంనగర్ సుచరిత, డిప్యూటీ ఆర్ఎ ఓ భూపతి రెడ్డి, డిప్యూటీ ఆర్ఎంఎం సత్యనారాయణ, ఈడీ సెక్రటరీ యుగంధర్ రెడ్డి, సిరిసిల్ల డిపో మేనేజర్ మనోహర్, ఆర్మూర్ డిపో ఆంజనేయులు, వేములవాడ డిపో మేనేజర్ మురళీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి కల్పన ప్రాధాన్యత అంశంగా ప్రభుత్వం చర్యలు

మొదటిపేజీ తరువాయి..
పొందిన నలుగురు మహిళలకు ఒక్కొక్కరికి సుమారు 25 వేల రూపాయల విలువ చేసే హై స్పీడ్ కుట్టు మిషన్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు ఉపయోగపడే విధంగా హై స్పీడ్ కుట్టు మిషన్ ను అందిస్తున్నామని, దీని ద్వారా రోజు మరింత వేగంతో పని చేసి ఎక్కువ బట్టలు కుట్టవచ్చని కలెక్టర్ తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు సహకారం అందించేందుకు ముందుకు వచ్చిన యూనియన్ బ్యాంక్ ప్రతినిధులను  కలెక్టర్ అభినందించారు. కుట్టు మిషన్ల ద్వారా ఒక మహిళ ఆర్థిక స్థితిగతులు మారడంతో పాటు వారి కుటుంబంలో, వారి ఇంట్లో పిల్లల జీవితాలలో సైతం మంచి మార్పులు వస్తాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో ఉన్న పారిశ్రామికవేత్తలు, బ్యాంకర్లు సి.ఎస్.ఆర్ నిధులతో మంచి కార్యక్రమాలు చేపడుతున్నారని, ప్రజలకు ఉపాధి కల్పించడమే ప్రాధాన్యత అంశంగా బ్యాంకర్లు, పారిశ్రామికవేత్తలు సంయుక్తంగా కృషి చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. యువతకు ఉపాధి సాధించేందుకు అవసరమైన నైపుణ్యాలు శిక్షణ అందించేందుకు త్వరలో టాస్క్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి మండలంలో కుట్టుమిషన్ల శిక్షణ పొందిన మహిళలకే జిల్లాలోని పాఠశాలలో చదివే విద్యార్థుల యూనిఫారం కుట్టే ఆర్డర్ అందిస్తామని అన్నారు. మహిళా ఆర్థిక సాధికారత దిశగా ఈరోజు మొదటి అడుగు వేసామని, దీనిని సద్వినియోగం చేసుకుంటూ మహిళలు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం ఆర్.బీ.ఐ. ద్వారా జిల్లాలో ఆర్థిక అక్షరాస్యతపై నిర్వహించిన క్విజ్ పోటీలలో విజేతలుగా నిలిచిన జడ్పీహెచ్ఎస్ పెద్దపల్లి విద్యార్థి తాజ్ బేగ్, జడ్పీహెచ్ఎస్ ధర్మారం విద్యార్థిని జి.సాత్వీక, జడ్పీహెచ్ఎస్ రాగినేడు విద్యార్థిని కే.నందిని లను కలెక్టర్ అభినందిస్తూ 2 వేల రూపాయల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ డిజిఎం అపర్ణా రెడ్డి, ఎల్.డి.ఎం. వెంకటేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు, సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సెస్ లో అవినీతికి తావు లేకుండా చర్యలు తీసుకోవాలి

మొదటిపేజీ తరువాయి..
అమలు చేశామని అన్నారు. ఎన్నికల్లో గెలిచిన రెండు రోజుల్లోనే మహిళా తల్లులకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, లక్ష్యంతో ఆరోగ్య శ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచామన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి తొలి సంతకం ఉచిత కరెంటు పైనే చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. గృహలక్ష్మి పథకంలో భాగంగా 200 వందల యూనిట్ల వరకు విద్యుత్ పై జీరో బిల్ ఇస్తున్నామని పేర్కొన్నారు. గతంలో 500రూపాయలు ఉన్న సిలిండర్ ధరకే, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అదే ధరకు ప్రజలకు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు.ఆర్టీసీ బస్ లో జీరో టికెట్ మాదిరిగా, జీరో కరెంటు బిల్లు ఇస్తున్నామని, అర్హులైన వారందరికి ఆరు గ్యారంటీలు అమలైయ్యేవిధంగా అధికారులు తగు చర్యలు చేపట్టాలని సూచించారు.  సెస్ ను ఈఆర్సీ కలపాలని సిఫార్స్ చేశారని, ఎంతో చరిత్ర కలిగిన సెస్ సంస్థను కాపడుకునే బాధ్యత అందరి పైన ఉందని, సంస్థను కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని సెస్ పాలకవర్గానికి సూచించారు. అవినీతి మరకలు లేకుండా చూసుకోవాల్సిన భాధ్యత పాలకవర్గానిదేనన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరెంటు కట్ చేస్తే ఊరుకోనన్నారని, సెస్ వాళ్ళు కూడా ఆకారణంగా  కరెంటు కట్ చేయవద్దని సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధిలో ఎవరు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని, జిల్లా అభివృద్ధి ఏక్కడ కూడా ఆగదని,రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ నెల 7 తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటన ఉందని, ముఖ్యమంత్రి పర్యటన జిల్లా అభివృద్ధికి, పలు సమస్యల పరిష్కారనికి తగిన తోడ్పాటు అందిస్తుంది అన్నారు. రాజకీయ కతీతంగా జిల్లా అభివృద్ధి విషయంలో ఏవైనా సూచనలు చేసినచో వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు.

# డబ్బులు డిమాండ్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**సిరిసిల్ల పట్టణ సిఐ రఘుపతి**

సిరిసిల్ల, మార్చి 4, (ప్రజాజ్యోతి): పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన కేసును తీసివేయడానికి డబ్బులు డిమాండ్ చేస్తూ చంపుతానని బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సిరిసిల్ల పట్టణ సీఐ రఘుపతి తెలిపారు.ఈ సందర్భంగా సిఐ రఘుపతి సోమవారం వివరాలను వెల్లడించారు. సిరిసిల్ల పట్టణం పెద్దూర్ గ్రామానికి చెందిన కొంపెల్లి విష్ణువర్ధన్ అనే వ్యక్తి ఇసుక ట్రాక్టర్ తో పట్టుబడగా, సిరిసిల్ల టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. అదే గ్రామానికి చెందిన తుంగపల్లి అజేయ్ అనే వ్యక్తి  అట్టి కేసుపై పోలీస్ వారితో మాట్లాడి తీసియేవడానికి డబ్బులు కావాలని, అందుకు 50,000 వేల రూపాయలు ఇవ్వాలని, లేకుంటే చంపుతానని విష్ణువర్ధన్ ను బెదిరించగా, విష్ణువర్ధన్ సిరిసిల్ల పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశాడు. దీంతో తుమ్మ విజయ్ పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని పట్టణ ఇన్స్పెక్టర్ బి రఘుపతి తెలిపారు. పోలీస్ వారికి మేము సన్నిహితులం అంటూ అమాయక ప్రజలను బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ కి పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాటి బాధితులు ఎవరైనా ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్లలో పిర్యాదు చేయాలని కోరారు.

# నిరుపేదలకు అండగా గృహజ్యోతి

**అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు**
**పక్కాగా ఆరు గ్యారెంటీల అమలు**
**ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్**
**అడ్లూరి లక్ష్మణ్ కుమార్**







జగిత్యాల ప్రతినిధి, మార్చి 4 (ప్రజాజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో నిరుపేదలకు అండగా 'గృహజ్యోతి' నిలుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పక్కాగా ఆరు గ్యారెంటీల అమలు చేస్తామని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల పట్టణంలోని బుడగజంగాల కాలనీలో ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి జీరో బిల్లులను లబ్ధిదారులకు అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలను దశల వారీగా ప్రారంభించి అర్హులైన నిరుపేద కుటుంబాలకు మంజూరు చేస్తూ ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని పది లక్షలకు పెంచడం జరిగిందని వివరించారు. 200 యూనిట్లలోపు వినియోగిస్తున్న నిరుపేద కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తూ ఆ డబ్బును ప్రభుత్వమే చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రానున్న కాలంలో ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేదలకు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. బుడగ జంగాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం శాసన మండలి సభ్యులు టి.జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతీ ఆడబిడ్డకు ఏదో ఒక సంక్షేమ పథకం అందించడం జరుగుతున్నదని అన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం గత రెండు మాసాల నుండి విద్యుత్ ఎక్కువగా వినియోగం జరుగుతున్నదని తెలిపారు. వ్యవసాయ రంగానికి అంతరాయం కలుగకుండా విద్యుత్ ను సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశ పెడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై కూలంకషంగా అధికారులు, మంత్రి మండలితో చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 200 యూనిట్ల కన్నా ఎక్కువ విద్యుత్ వినియోగం జరిగినట్లయితే జీరో బిల్లు రాదని తప్పనిసరిగా బిల్లులు చెల్లించవలసి వస్తుందని, పొదుపుగా విద్యుత్ వినియోగం చేసుకోవాలని సూచించారు. రూ.500లకే ఉచిత గ్యాస్ సిలిండర్ సరఫరా చేయడం జరుగుతుందని, ఒక్కో కుటుంబానికి సంవత్సరానికి 6 వేల రూపాయలు చెల్లించడం అదే విధంగా విద్యుత్ వినియోగంలో సంవత్సరానికి 12 వేల రూపాయలు వెరసి మొత్తం కుటుంబానికి 18 వేల రూపాయలు లబ్ధి చేకూరుతున్నదని అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లి వచ్చిన సుమారు 80 లక్షల మంది మహిళలు ఆర్టీసిలో ఉచిత ప్రయాణం కల్పించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వందే నాని ఆయన అభివర్ణించారు. గృహలక్ష్మీ కార్యక్రమం కింద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ.6 లక్షల చొప్పున త్వరలో చెల్లించడం జరుగుతుందని తెలిపారు.

**సంక్షేమ పథకాలకు నిరంతర దరఖాస్తుల స్వీకరణ**

ప్రజాపాలన కార్యక్రమం కింద దరఖాస్తు చేసుకొని వారు జిల్లా వ్యాప్తంగా మండల పరిషత్, మున్సిపల్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన 36 సేవ కేంద్రాలలో తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని, రేషన్ కార్డు లేని వారికి త్వరలో కొత్త కార్డుల జారీకి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చేపట్టడం జరుగుతుందని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ నిరంతరం కొనసాగుతుందని, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ సాంకేతిక కారణాల వల్ల లబ్దిచేకూరని వారు ఆయా కేంద్రాలకు వెళ్లి డాక్యుమెంట్లు సమర్పించాలని సూచించారు. ఉచితంగా వచ్చే విద్యుత్, గ్యాస్ సిలిండర్లను పొదుపుగా వాడుకోవాలని కలెక్టర్ అన్నారు. గృహజ్యోతి కార్యక్రమం కింద అర్హులైన లబ్ధిదారులకు రూ. 5 లక్షల వరకు ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు మరో లక్ష రూపాయలు అదనంగా చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం మహిళల కోసం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి, జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, విద్యుత్ శాఖ ఎస్ఈ, కాలనీ వాసులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**

## డిగ్రీ లెక్చరర్ ఉద్యోగానికి అర్హత సాధించిన సిహెచ్ సాయి శిల్ప



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 4 ( ప్రజా జ్యోతి) : గురుకులం రిక్రూట్మెంట్లో రాష్ట్రస్థాయిలో మెరిట్ లిస్టులో రెండవ స్థానం నిలిచి డిగ్రీ లెక్చరర్ ఉద్యోగానికి మెట్ పల్లి పట్టణం తొమ్మిదవ వార్డుకు చెందిన సిహెచ్ శిల్పాను సోమవారం పలువురు వార్డు ప్రజలు అభినందించారు. గతంలో కూడా ఎస్ జి టి ఇంగ్లీష్ మీడియం అండ్ తెలుగు మీడియంలో ఆర్మీ పబ్లిక్ స్కూల్లో పి ఆర్ టి అలాగే కే యు సి సి హ్యాండ్ ఓ యు సి ఈ టి పి జి ఇంగ్లీషులో కూడా రాష్ట్రస్థాయి మొదటి రెండవ స్థానాలు సాధించారు .

## జాతీయ కరాటే పోటీల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థి ప్రతిభ



సుల్తానాబాద్, మార్చ్ 04( ప్రజా జ్యోతి ): సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థి జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించాడు.ఈ నెల 03వ తేదీ ఆదివారం మంచిర్యాల జిల్లా మందమర్రి లో 7వ జాతీయ స్థాయి ఓపెన్ కరాటే,కుంగ్ ఫు చాంపియన్ షిప్ పోటీల్లో జి హర్షవర్ధన్ కట, కుమ్మిత్ విభాగంలో బంగారు పతకాలు సాధించాడు. ఐపీఎస్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థిని అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ స్వీయ రక్షణకు,ఆత్మ రక్షణకు కరాటే అవసరమన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను అధిక ప్రాధాన్యతతో పరిష్కరించాలి

**ప్రజావాణిలో 50 దరఖాస్తుల స్వీకరణ**
**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**





జగిత్యాల ప్రతినిధి, మార్చి 4 (ప్రజాజ్యోతి) : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ దివాకరతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ బాషా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 50 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర, జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీఓలు, మధుసూదన్, ఆనంద్ కుమార్, ఎన్.శ్రీనివాస్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏఓ హన్మంత రావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ లెక్చరర్ ఉద్యోగానికి దళిత బిడ్డ ఎంపిక

**జేఎల్, పీజీటీ, టీజీటీ ఉద్యోగాలను సాధించిన రవీందర్**
**అభినందనలు తెలుపుతున్న బంధువులు, సన్నిహితులు**



హుజూరాబాద్/ ప్రజా జ్యోతి : ప్రభుత్వ కొలువు ప్రతీ ఒక్కరి కల. ప్రభుత్వంలో భాగస్వామ్యం కావడంతో పాటు సమాజంలో గౌరవమర్యాదలతో కూడిన ఉద్యోగం, అందుకే ఈ కొలువు సాధించడానికి చాలా మంది ఉద్యోగార్థులు పోటీ పడతారు. అయితే క్రమశిక్షణతో నిరంతరం కష్టపడితే ఎవరికైనా విజయం దక్కుతుందని నిరూపించాడు పేదింటి దళిత బిడ్డ మెట్టుపల్లి రవీందర్. అలుపెరగని విక్రమార్కుడిలా ముందుకు సాగుతూ గురుకుల ల విద్యాసంస్థల్లో జేఎల్. పీజీటీ, టీజీటీ రాష్ట్ర స్థాయిలో టాప్ 10 ర్యాంకు సాధించి ఉద్యోగాలను పొందాడు. మెట్టుపల్లి మొగిలి కనకలక్ష్మి దంపతుల చిన్న కుమారుడు రవీందర్ పాఠశాల విద్యాభ్యాసాన్ని కమలాపూర్ మండలం అంబాల ప్రభుత్వ పాఠశాలలో, ఇంటర్ విద్యను వరంగల్ ఏవివి కళాశాలలో, వరంగల్లోని ఎల్బి కళాశాలలో డిగ్రీ, పీజీ, హుజూరాబాద్ జనార్ధన్ రెడ్డి కళాశాలలో అంబేద్కర్ యూనివర్సిటీలో ఎంఎస్సీ సైకాలజీ, ఎంఏ (పొలిటికల్ సైన్స్), ఎంఏ (హిస్టరీ) విద్యను అభ్యసించారు. పీజీ డిప్లొమా ఇన్ సైకాలజికల్ కౌన్సిలింగ్లో చదివి ఎంఏ పొలిటికల్ సైన్స్లో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ చేతుల మీదుగా రెండు బంగారు పతకాలను సైతం అందుకుంటున్నాడు. ప్రస్తుతం హుజూరాబాద్ కోర్టులో సీనియర్ న్యాయవాదిగా పని చేస్తున్న రవీందర్ గురుకుల విద్యాసంస్థల్లో జేఎల్, పీజీటీ, టీజీటీ ఉద్యోగాలను సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు, గ్రామస్తులు, పలువురు న్యాయవాదులు అభినందిస్తున్నారు. ఉద్యోగం సాధించాలనే స్వయం కృషి, పట్టుదల ముందు పేదరికం అడ్డుకాదని రవీందర్ నిరూపించాడని కొనియాడుతున్నారు.

# ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ**





పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి -04: ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ ప్రజల అర్జీలను స్వీకరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామ పంచాయతీ సర్పంచ్ జి.కావేరి మన ఊరు మన బడి కార్యక్రమం క్రింద చేపట్టిన పనులకు ఉన్న పెండింగ్ బిల్లులు ఎంబి రికార్డులు నమోదు చేసి త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి, నీటిపారుదల శాఖకు రాస్తూ వెంటనే ఎంబి రికార్డుల్లో నమోదు చేసి బిల్లులు రూపొందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. రామగిరి మండలం చందనా పూర్ గ్రామ పంచాయతీకి చెందిన కే. ఓదేలు సింగరేణి కంపెనీ చందనాపూర్ లోని ఎస్.సి. కాలనీని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లిస్ట్ లో తనకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది న్యాయం చేసి నష్టపరిహారాన్ని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మంథని రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ బండి సంజయ్ బ్రిడ్జి శంకుస్థాపన చేసిన తర్వాతనే మండలంలో ఓట్లు అడగాలి

**బ్రిడ్జ్ జేఏసీ సంపతి ఉదయ్ కుమార్ డిమాండ్**

గన్నేరువరం మార్చ్ 3 (ప్రజా జ్యోతి) : గన్నేరువరం మండల కేంద్రంలో బ్రిడ్జి జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్, పుల్లెల జగన్ పుల్లెల రామ్, భామండ్ల రవీందర్ మాట్లాడారు. 2019లో ఎంపీ ఎలక్షన్లప్పుడు బండి సంజయ్ కుమార్ గన్నేరువరం నుండి కరీంనగర్ కు బ్రిడ్జి నిర్మిస్తానని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఐదేళ్లు కావడం జరుగుతుందన్నారు. గెలిచినప్పటి నుండి ఒక్కసారి కూడా గన్నేరువరం వైపుకు రాలేకపోయాడన్నారు. ఇప్పుడు ఎలక్షన్లు వస్తున్న సందర్భంలో మళ్లీ కరీంనగర్ ఎంపీగా గెలవాలని యాత్రలు చేస్తున్న నువ్వు ఏ మాత్రం గెలువ లేవని ఈ సందర్భంగా ఆయన సవాల్ విసిరారు. మా ప్రాంతం ఓట్లు కావాలంటే నువ్వు వచ్చి శంకుస్థాపన చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్, ఉపాధ్యక్షులు పుల్లెల జగన్, ప్రధాన కార్యదర్శి పుల్లెల రాము, భామండ్ల రవీందర్ పాశం శీను జీలశేఖర్, పుల్లెల మల్లయ్య ఘర్షకుర్తి తిరుపతి కోడూరి పరుశురాం వెదిరే రాజయ్య నేత కనకయ్య బెదిరే బాలయ్య రామంచ మల్లయ్య లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కల్లెడ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తులకు విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాల రూరల్, మార్చి 4 (ప్రజాజ్యోతి): మార్చి 5 మంగళవారం రోజున ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు 33/11 కేవీ కల్లెడ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తుల కోసం మెంటనెన్స్11 కేవీ బస్ మరమ్మత్తు లు ఉన్నందున కల్లెడ సబ్ స్టేషన్ పరిధిలోని అనంతరం, గుట్రాజ్ పల్లి, తక్కళ్ళపల్లి, సంగంపల్లి, సోమనపల్లి, హబ్సిపూర్ మరియు కల్లెడ గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని ఏఈ బి. సుందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## 'పీఎం కిసాన్' లబ్ధిదారులు ఈకేవైసీ తప్పనిసరి



కథలాపూర్, మార్చి 4(ప్రజాజ్యోతి): రైతులకు పెట్టుబడి సాయం అందించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పుస్తకాన్ని అమలు చేస్తోందని ఏ.ఈ.ఓ వైష్ణవి అన్నారు. సోమవారం మండలంలోని బొమ్మెన గ్రామంలో రైతులకు పీఎం కిసాన్ గూర్చి అవగాహన కల్పించారు. 2019 ఫిబ్రవరి 19 నాటికి పట్టా పాస్ పుస్తకం కలిగిన రైతులకు పీఎం కిసా న్ పథకానికి అర్హులని తెలిపారు. లబ్ధి పొందుతున్న రైతులు తప్పనిసరిగా ఈ కేవైసి చేయించుకోవలన్నారు. మందల వ్యాప్తంగా 57 మంది రైతులు ఈ చేయించుకోలేరని వెల్లడించారు. అర్హులైన రైతులు తప్పనిసరిగా ఈకేవైసి చేయించుకోవాలని సూచించారు. దీంతో పాటు ఇప్పపెల్లి గ్రామంలో ఏ.ఈ.ఓ శేఖర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.

# ఏఐసిసి ఓబిసి జాతీయ కోఆర్డినేటర్ రుద్ర సంతోష్ జన్మదిన వేడుకలు



గంభీరావుపేట మార్చి 4 (ప్రజా జ్యోతి): ఏఐసిసి ఓబిసి జాతీయ కోఆర్డినేటర్ ఇటీవల నియమించడం పట్ల అభిమానులు హర్షం కరీంనగర్ ఎంపీ టిక్కెట్ ఆశిస్తున్న రుద్ర సంతోష్ తాజా పరిణామాలతో జిల్లాలో వేడెక్కిన రాజకీయాలు గంభరావుపేట మండల కేంద్రంలో ఏఐసిసి ఓబిసి జాతీయ కోఆర్డినేటర్ రుద్ర సంతోష్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. వారి నియామకం హర్షణీయం అన్నారు. ఈ మేరకు ఏఐసిసి ఆర్గనైజషన్ సెక్రటరీ కెసి వేణుగోపాల్ గత నెలలో ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఢిల్లీ స్థాయిలో జరిగిన 18 రాష్ట్రాల జాతీయ సదస్సులో రుద్ర సంతోష్ కుమార్ ఇచ్చిన ప్రెజెంటేషన్ కు, పని తీరుకు మెచ్చిన ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, ఏఐసిసి కోఆర్డినేటర్ కొప్పుల రాజు, ఏఐసిసి ఆర్గనై జషన్ సెక్రటరీ కేసి వేణుగోపాల్ రుద్ర సంతోష్ కు ఈ అవకాశం కల్పించినట్లు సమాచారం. రుద్ర సంతోష్ కుమార్ గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఏఐసిసి వార్ రూమ్ తెలంగాణ నుండి ఇంచార్జిగా వ్యవహరించారు. రుద్ర సంతోష్ కుమార్ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నుండి కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా టికెట్ ఆశిస్తుండగా, ఏఐసిసి ఓబిసి జాతీయ కోఆర్డినేటర్ అవకాశం రావడంతో రాబోవు పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఒక్క సారిగా జిల్లాలో పరిణామాలు మళ్ళీ వేడెక్కాయి. బిసిలకు హక్కుల కోసం, బిసి గణన కోసం పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ అంకితభావంతో పనిచేసే రుద్ర సంతోష్ కుమార్ కు ఏఐసిసి ఓబిసి జాతీయ కోఆర్డినే టర్ అవకాశం రావడంపై, వారి అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు, బిసి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వారి అభిమానులు సురేష్ మోహన్ మహిపాల్ రాజు సురేష్ మహేష్ భాస్కర్ సతీష్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బేగంపేట, రామంతపూర్ పబ్లిక్ స్కూల్ లలో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానం

**జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి పి. నథానియల్**
**ఒకటవ తరగతిలో ప్రవేశం కొరకు గిరిజన విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి**
**మార్చి -11 లోపు కరీంనగర్ కలెక్టరేట్ లోని డిటిడిఓ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలి**

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి) మార్చి- 04: 2024-25 విద్యా సంవత్సరానికి గాను హైదరాబాదులోని బేగంపేట, రామంతా పూర్ పబ్లిక్ స్కూల్లలో 1వ తరగతి లో ప్రవేశం కొరకు జిల్లాలోని గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు మార్చి 11 లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి పి. నథానియల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు మొత్తము (6) సీట్లు కేటాయించడం జరిగిందని, ఒకటవ తరగతిలో లంబాడిలకు మూడు, గోండు/నాయకపోడు వారికి ఒకటి, ఎరుకుల వారికి ఒకటి, ఇతరులకు ఒకటి చొప్పున కేటాయించడం జరిగిందని తెలిపారు. అభ్యర్థి 2017 జూన్ 1 నుండి 2018 మే 31 మధ్యలో జన్మించి ఉండాలని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం అర్బన్ ప్రాంతంలో రెండు లక్షలు, రూరల్ ప్రాంతంలో ఒక లక్షా 50 వేలు ఉండాలని, ధృవీకరణ పత్రాలు ఆదాయం, కులం, బర్త్, స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ 2 సైజ్ ఫోటోలను జత చేసి పూర్తి చేసిన దరఖాస్తులను మార్చి 11లోగా కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని, వచ్చిన దరఖాస్తుల నుండి మార్చి 14న లాటరీ పద్ధతిలో ద్వారా ఎంపిక చేయనున్నట్లు, ఇతర వివరాలకు ఫోన్ నెంబరు 0878-2242208 నందు సంప్రదించాలని పి.నథానియల్ ఆ ప్రకటనలో తెలిపారు.

## లోంకరామేశ్వర జాతర పోస్టర్ ఆవిష్కరణ

కథలాపూర్, మార్చి 4(ప్రజాజ్యోతి): మండలంలో ప్రాముఖ్యత కలిగిన పోతారం లోంక రామేశ్వరస్వామి జాతర నిర్వాహణకు సబంధించి గ్రామశాఖ ఆధ్వర్యంలో ముద్రించిన పోస్టర్లను సోమవారం ఆ దేవస్థానం వద్ద ఆలయ చైర్మెన్, మాజీ సర్పంచి ధర్మపురి జలంధర్, ఎంపిటిసి పులి శిరీష హరిప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 8న శివరాత్రి రోజున నిర్వహించే లోంక రామేశ్వరస్వామి జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కమిటీ సమన్వయంతో పనిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పాలేపు లత గణేష్, నరేష్, రవి, మల్లయ్య, శేఖర్, మహిపాల్, జనార్ధన్, నర్సయ్య, గంగాధర్, నరేష్, రాజారాం తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా ఏబూసి శ్రీనివాస్

**నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు**

జమ్మికుంట, మార్చి4( ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన సీనియర్ రిపోర్టర్ ఏబూసి శ్రీనివాస్ ను ఇటీవల హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నియమించారు. ఆదివారం సాయంత్రం కరీంనగర్ లో ఉమ్మడి జిల్లా మున్నూరు కాపు జర్నలిస్టుల సమావేశం జిల్లా అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ విచ్చేసి నియామక పత్రాన్ని ఏ బూసి శ్రీనివాస్ కు అందజేశారు. ఎన్జీవో ఎస్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు విట్టల్, మున్నూరు కాపు ఉద్యోగస్తుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాల శ్రీనివాస్ లు, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బండి పద్మ శాలువాతో రాష్ట్ర కార్యదర్శిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏబూసి శ్రీనివాస్ మాట్లాడుతూ తన నియమానికి అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ కు ,జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వేల్పుల శ్రీనివాస్, వెంకటరమణ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్నూరు కాపు జర్నలిస్టుల ఐక్యతకు, సమస్యల పరిష్కారం కొరకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు రాజు, శరత్, జగిత్యాల జిల్లా రమేష్,చందు, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## మార్చి 6న జాబ్ మేళా నిర్వహణ

**జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) , మార్చి–04: జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 6న బుధవారం రోజున ఉదయం 11 గంటలకు పెద్దపల్లి బస్టాండ్ దగ్గర గల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐ.టి. ఐ.)లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతిరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.18 నుండి 35 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతీ, యువకులు హైదరాబాదులోని అపోలో ఫార్మసీలో ఫార్మసిస్ట్, ట్రైని ఫార్మాసిస్ట్, ఫార్మసీ ట్రైని, ఫార్మసీ అసిస్టెంట్, రిటైల్, ట్రైని అసోసియేట్, ప్రోడక్ట్ అడ్వైజర్ ఉద్యోగాల కొరకు డి–ఫార్మసీ, బి–ఫార్మసీ, ఎం–ఫార్మసీ, డిగ్రీ, బిబిఎం., ఇంటర్, పదవ తరగతి అర్హతలు గల వారు సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో, పూర్తి సమాచారంతో జాబ్ మేళా కు హాజరు కావాలని, ఎంపిక కాబడిన వారికి నెలకు వేతనము ఉద్యోగ స్థాయిని బట్టి ఉంటుందని తెలిపారు.ఇతర వివరాలకు 8985336947, 9502642441, 9885824326 ఫోన్ నంబర్ లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

## ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



హుజూరాబాద్/ ప్రజా జ్యోతి : కరీంనగర్ ఉమ్మడి జిల్లా గౌడ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 10న జరిగే తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్గాగౌడ్కు సన్మాన సభ, గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని చెల్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ నేరెళ్ళ మహేందర్ గౌడ్ కోరారు. సోమవారం పట్టణంలో ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేందర్ గౌడ్ మాట్లాడుతూ కరీంనగర్ బొమ్మకల్ బైపాస్ రోడ్డులోని వి కన్వెన్షన్ హాల్లో ఆదివారం 12 గంటలకు మంత్రి పొన్నం ప్రభాకర్కు సన్మాన కార్యక్రమం, గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని, గౌడ కులబాంధవులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని మహేందర్గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల నాయకులు పంజాల రాంశంకర్ గౌడ్, తాళ్లపెల్లి రమేష్, మచ్చిక చందు, శ్రీనివాస్, కుర్ర శ్రీనివాస్, ఎల్లాగౌడ్, తాళ్లపెల్లి మల్లయ్య, వెంకటేష్, ఐలయ్య, బిక్షపతి, అశోక్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ క్లాస్ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత



కాల్వ శ్రీరాంపూర్,( ప్రజా జ్యోతి), మార్చి 4: కాలువ శ్రీరాంపూర్ మండలంలోని మోట్లపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులకు మీర్జంపేట్ గ్రామస్తుడు కాంగ్రెస్ పార్టీసోషల్ మీడియా మండల కన్వీనర్ బొడ్డుపల్లి సాయి పరీక్ష సామాగ్రిని ఆయన సొంత ఖర్చులతో విద్యార్థులకు సోమవారం నాడు అందజేశారు. బొడ్డుపల్లి సాయిని విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందంఅభినందించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ రంజిత్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత విద్యుత్ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

**ఎమ్మెల్యే, విప్ ఆది శ్రీనివాస్**

కథలాపూర్, మార్చి 4(ప్రజాజ్యోతి): ఉచిత విద్యుత్ అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే, విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని అంబారిపేట గ్రామంలో గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు జీరో బిల్లును అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను త్వరలోనే అమలు చేస్తామని, అధికారం చేపట్టిన రెండో రోజే రెండు గ్యారంటీలను అమలు చేసిందన్నారు. ఆరోగ్యశ్రీ పరిధి రూ.5 లక్షల నుంచి రూ.10



లక్షలకు పెంచింది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. తాజాగా మరో రెండు పథకాలు గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే అందించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. విపక్ష పార్టీలు చేసే విమర్శలు నమ్మవద్దని, రాజకీయ లబ్ది కోసం పాకులాడే నాయకులను వచ్చే ఎన్నికల్లో అడ్రస్సు లేకుండా చేయాలని సూచించారు. పార్లమెంటు ఎన్నికల్లో మెజార్టీ సీట్లు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జవ్వాజి రేవతి, మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, తోట్ల అంజయ్య, కాంగ్రెస్ నాయకులు హరిప్రసాద్, జవ్వాజి రవి, న్యవనంది శేఖర్ తదితరులు కాంగ్రెస్ నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాంబవ చక్రవర్తి విగ్రహా నిర్మాణ స్థలాన్ని సందర్శించిన దొమ్మటి సది

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మార్చి 4: మాదిగ శక్తి ఆధ్వర్యంలో రాఘవపూర్ గుట్ట పక్కన ఉన్న స్థలంలో ఏర్పాటు చేయనున్న జాంబవ చక్రవర్తి విగ్రహా స్థలాన్ని సోమవారం నాడు అల్ ఇండియా ఎస్సీ ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ రామగుండం బ్రాంచ్ సెక్రెటరీ దొమ్మటి సది సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వం డక్కలి వారు తమ ఇండ్ల వద్దకు వచ్చి మన మాదిగ జాతి చరిత్రను తెలియ జేస్తూ మనవద్ద అర్థించే వారు అని తెలిపారు. మొదటగా మనది జంబూ ద్వీపం అని జంబూ ద్వీపాన్ని జాంబవ చక్రవర్తి పరిపాలించాడనీ అలాంటి మహనీయుని విగ్రహాన్ని మాదిగ శక్తి ఆధ్వర్యంలో ప్రతిష్టించాలనుకోవడం గొప్ప శుభ పరిణామం అని అన్నారు. వారి చరిత్రను బావి తరాలకు ముఖ్యంగా మాదిగలకు తెలియజేయలని మాదిగ శక్తి వ్యవస్థాపకులు బొంకూరి సురేందర్ సన్ని, జిల్లా కన్వీనర్ కల్లేపల్లి రవి, వారి మిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ మహా కార్యంలో తమవంతు సహాయ సహకారాలు ఉంటాయని ఆయన అన్నారు.ఆయన వెంట కళ్ళే పల్లి రవి తో పాటుగా అందుగుల పల్లి ముదిరాజ్ సంఘం నాయకులు దామ సది, ఆందుగుల పల్లి గౌడ సంఘం అధ్యక్షులు ఆరే కుమార్ గౌడ్, దామ నవీన్ ముదిరాజ్,



మాదిగ శక్తి నాయకులు కళ్ళే పల్లి కిషోర్, కుమ్మరి శ్రీశైలం, కళ్ళే పల్లి చిన్న సదయ్య, కుమ్మరి సందీప్ కుమ్మరి చిన్న సందీప్, మోదం పల్లి చిన్న అంజయ్య తదితరులు సందర్శించారు.

## గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళన పత్రిక పాంప్లెట్ ఆవిష్కరణ

మెట్ పల్లి ప్రతినిధి మార్చి 4 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణం ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరుగు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ఘన సన్మానంతో పాటు గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం వచ్చే ఆదివారం రోజున కరీంనగర్ లో జరిగే కార్యక్రమ పోస్టర్ ను రాష్ట్ర గౌడ సంఘ నాయకులు పూదరి నర్సాగౌడ్ ఆధ్వర్యంలో గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళన పత్రిక పాంప్లెంట్ ఆవిష్కరణ చేశారు.సంఘ గౌరవ నాయకులు పూదరి నర్సగౌడ్ మాట్లాడుతూ మన కోరుట్ల నియోజకవర్గాల్లోని మెట్ పల్లి కోరుట్ల పట్టణ, మండల ప్రతి గౌడ కుల బాంధవులు కరీంనగర్లో జరిగే మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సన్మానం తో పాటు మన గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేల కార్యక్రమానికి హాజరుకావాలని గౌడ కుల బాంధవులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర



గౌడ సంఘ నాయకులుపూదరి నర్సాగౌడ్ ,పడాల నారాయణ గౌడ్ ,చర్లపల్లి చిన్న అంజగౌడ్, జోగినపల్లి రాజేశ్వర్, కుంట నారాయణ, పుల్ల చిన్నయ్య గౌడ్, దేవదాసు, సత్యనారాయణ గౌడ్, ఉత్కం వెంకట్ గౌడ్, నారాయణ గౌడ్, చర్లపల్లి ఆనంద గౌడ్, ఉత్కం వెంకటేశ్వర్లు తదితర గౌడ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ దుబ్బరాజేశ్వర స్వామిని దర్శనం చేసుకున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



బీరుపూర్, మార్చి 4 (ప్రజాజ్యోతి): సారంగాపూర్ మండల్ పెంబట్ల శ్రీదుబ్బారాజేశ్వర స్వామి నూతన ఉత్సవ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దేవస్థానం నూతనంగా నిర్మించిన గదులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్, పిసిసి సభ్యుడు గిరి నాగభూషణం, నూతనంగా ఏర్పడిన దుబ్బ రాజేశ్వర స్వామి ఉత్సవ కమిటీ సభ్యులు, బీర్పూర్ ఎంపీపీ మసర్తి రమేష్, భూక్య సరళ, ఈవో అనూష, వివిధ హోదాలో ఉన్న నాయకులు ఉన్నారు.

## రామగుండం
# బిఆర్ ఎస్ ఖాళీ

**కాంగ్రెస్ లో చేరిన మేయర్ తో పాటు ఇతర సహా కార్పొరేటర్లు ఆహ్వానించిన పార్టీ రాష్ట్ర ఇంచార్జ్**

గోదావరిఖని, మార్చి 4 (ప్రజా జ్యోతి) రామగుండం కార్పొరేషన్ పూర్తిగా హస్తగతం అయింది. కార్పొరేషన్ మేయర్ బంగి అనిల్ కుమార్ తో సహా 18 మంది కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం హైదరాబాద్ గాంధీ భవన్ లో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నేతృత్వం లో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షి ,ఐటీఅండ్ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు , ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి దీపా దాస్ మున్షి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీ నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దాతూ శ్రీనివాస్, సాగంటి శంకర్, వేగోపాలపు రామ శ్రీనివాస్, ఇంజంపురి పులెందర్, దుబాసి లలిత మల్లేష్, తల్లా అమృతమ్మ రాజయ్య, కలవల శిరీష సంజీవ్, దాతూ శ్రీనివాస్, కొమ్మ వేణు, జెట్టి జ్యోతి రమేష్, గనుముక్కల మహాలక్ష్మి తిరుపతి, నీలం పద్మ గణేష్, బాల రాజ్ కుమార్,మేకల సదానందం ఉన్నారు.



# ప్రజా పాలన సేవా కేంద్రాలు ఏర్పాటు



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 4 ( ప్రజా జ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలో ప్రజాపాలన సేవా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ పాల్గొని మాట్లాడారు. ఆరవ వార్డు అంబేద్కర్ సంఘ భవనంలో పదో వార్డ్ రెడ్ క్రాస్ బిల్డింగ్ లో 15వ వార్డు మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన సేవ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారు మీకు ప్రభుత్వం నుంచి వచ్చే లబ్ది అందకపోవడం ఏవైనా తప్పులు ఉన్న సరిదిద్దుకోగలరన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ అక్షయ్ ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్, నవీన్, ముజీబ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## గృహ జ్యోతి మహా లక్ష్మి దరఖాస్తుల స్వీకరణ

మల్యాల, మార్చి 4 (ప్రజాజ్యోతి) : మల్యాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి మరియు మహా లక్ష్మి కొరకు ప్రజా పాలన దరఖాస్తుల సేవా కేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎ స్వాతి,ఎంపీఓ వాసవి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జువ్వాడి నరసింగరావు కూతురి రిసెప్షన్ పార్టీలో కాంగ్రెస్ నాయకులు



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 4 ( ప్రజా జ్యోతి) : కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జవ్వాడి నరసింగరావు కూతురు డాక్టర్ రితిమ డాక్టర్ రోహన్ నూతన వధూవరులు గత నెల ఫిబ్రవరి 14న వివాహం చేసుకొని సోమవారం ధర్మపురిలో ధర్మపురి లో జరుగుతున్న రిసెప్షన్ పార్టీ కి ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ ఎన్ ఎస్ యు ఐ వైస్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నాయకులు జక్కని కుందన్, అజీమ్ లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం జువ్వాడి నరసింగరావు ను కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మంత్రులు సురేఖ, పొన్నంలకు మహాశివరాత్రి జాతర ఆహ్వానం



వేములవాడ, మార్చి 4, (ప్రజాజ్యోతి): శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధానంలో ఈ నెల 7 నుంచి ప్రారంభమౌతున్న మహాశివరాత్రి ఉత్సవాలకు రావాలని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లను రాజన్న ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ ఆహ్వానించారు. సోమవారం హైదరాబాద్లోని మంత్రుల కార్యాలయాల్లో ఈవో మర్యాదపూర్వకంగా కలుసుకొని, ఆహ్వాన పత్రికను వేరువేరుగా అందించారు. అనంతరం దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్ ను ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ కలిసి, ఆహ్వాన పత్రికను అందజేశారు.

# అత్యాచారయత్నం కేసులో నిందితుడికి 10 ఏళ్ల జైలు శిక్ష

**10 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పును వెలువరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత**

కోనరావుపేట మార్చి 4 (ప్రజాజ్యోతి): ఓ మైనర్ బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించిన కేసులో రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన ఎనగందుల వెంకటి అనే వ్యక్తికి 10 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్షతో పాటు పదివేల రూపాయలు జరిమానా విధిస్తూ సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్.ప్రేమలత తీర్పును వెలువరించనట్లు కోనరావుపేట ఎస్సై. డి ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు.వివరాలు ప్రకారం 2017 జూన్ 04 వ తేదీన నిజామాబాద్ గ్రామానికి చెందిన ఎనగందుల వెంకటి అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన మైనర్ బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించినట్లు బాలికకు సంబంధించిన కుటుంబ సభ్యులు కొనరావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా,కొనరావుపేట పోలీసులు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి ఏనుగందుల వెంకట్ ని రిమాండ్ కు తరలించి,అప్పటి కేసు విచారణ అధికారి రమేష్ నాయక్ మరియు విజయ్ కుమార్ సీఐ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. అప్పటి ప్రస్తుత సిఎంఎస్. ఎస్.ఐ లు శ్రీకాంత్ మరియు శ్రవణ్, కోర్ట్



కానిస్టేబుల్ మోహన్, లతీఫ్ కోర్ట్ మానిటరింగ్ కానిస్టేబుల్ నరేందర్ సాక్షదారాలను కోర్టులో ప్రవేశపెట్టగా, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ కేసును వాదించగా పూర్వపరాలను పరిశీలించిన ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ జడ్జి ఫర్ ఎక్సపెడిషస్ ట్రయల్ అండ్ డిస్పోషల్ అఫ్ రేప్ అండ్ పోక్సో యాక్ట్ కేసెస్ కోర్టు న్యాయమూర్తి ఎన్. ప్రేమలత. నేరం రుజువు కావడంతో నిందితునికి 10 సంవత్సరాల కఠిన కారాగారా శిక్షతో పాటు పదివేల రూపాయలు జరిమానా విధించినట్లు కొనరావుపేట ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

# మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**రాష్ట్ర మున్నూరు కాపు సంఘాలు**

జగిత్యాల ప్రతినిధి మార్చి4 ( ప్రజా జ్యోతి): మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ మున్నూరు కాపు సంఘాలు ఐక్యంగా డిమాండ్ చేశాయి.సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్.వి.ఎల్.ఆర్.గార్డెన్స్ లో జిల్లా మున్నూరు కాపు సంఘము ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంనిర్వహించారుఈ సందర్భంగా తెలంగాణ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కొండదేవయ్యమాట్లాడుతూ తెలంగాణ లో వ్యవసాయమే ప్రధాన వృత్తి గలమున్నూరు కాపుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు., రాష్ట్ర సెక్రెటరీ జెనెరల్ హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ వేములవాడ ఎమ్మెల్యే,ప్రభుత్వ



విప్ ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవిఇవ్వాలని,మున్నూరు కాపు కులం ను బీసీ.డి నుండి తీసి వేసి బీసీ ఏ గ్రూప్ లో చేర్చాల్లన్న డిమాండ్లని ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు బాదినేని రాజేందర్ మాట్లాడుతూ ప్రతి జిల్లా కేంద్రంలో మున్నూరు కాపులకు సంఘ భవనాలు,హాస్టళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వము స్థలాలు ,నిధులు మంజూరు చేయాలని కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ఏడ్ల రవి,సంజీవ్,వొడ్నాల రాజ శేఖర్,జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి రాజ్ కుమార్,కోశాధికారి దీటి అంజయ్య, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బొమ్మ రాదా కృష్ణ, కతలాపూర్ మండల అధ్యక్షుడు చెదలుసత్యనారాయణ,నాయకులు రాచకొండ శ్రీరాములు,పడాల తిరుపతి,అడపా గంగారాం, చిట్ల రవీందర్, ఏనుగుల రాజేందర్,భారతపు లింగారెడ్డి, అంగలిరాజన్న, పుప్పాల ఆశోక్,పుప్పాల నర్సింగా రావు, చిలుక రమేష్, పుప్పాల కిశోర్ కుమార్ తాడెపు రమణ, జిల్లా,మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి గోదావరిలో తగిన ఏర్పాట్లు చేయండి

**రామగుండం కార్పొరేషన్ కమిషనర్ కు విహెచ్ పి వినతి**

గోదావరిఖని, మార్చి 4 (ప్రజా జ్యోతి)మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని గోదావరిఖని సమీపంలోని గోదావరి నదిలో భక్తుల సౌకర్యార్థం తగిన ఏర్పాట్లు చేయాలని విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ విజ్ఞప్తి చేసింది. సోమవారం విహెచ్పి ప్రతినిధులు రామగుండం కార్పొరేషన్ కమిషనర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.మహా శివరాత్రి పర్వదినానికి కేవలం 4 రోజులే సమయం ఉందని, గోదావరి తీరంలో పుష్కరఘాట్, ఇన్టేక్ వెల్ ప్రాంతాలకు పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తారని,వారికి ఇబ్బందులు, అంటు వ్యాధులు ప్రబలకుండా గోదావరినదిలో చెత్తాచెదారం తొలగించాలని వినతి పత్రం లో కోరారు. ఒడ్డున, ఆ దారుల వెంట పారిశుధ్య నిర్వహణతో గోదావరి వద్ద భక్తులు వేసవి దృష్ట్యా నీడ కల్పించేందుకు టెంట్లు వేయాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. గోదావరినది ఒడ్డున పుణ్యస్నానాలు ఆచరించిన మహిళలు దుస్తులు మార్చుకోవడానికి గదులు ఏర్పాటు చేయడంతో పాటు షవర్లు ,తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి సౌకర్యం, తగినంత మంది లైఫ్ సేవర్స్,పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో నగర కార్యదర్శి మ్యాడగోని రవీందర్, సహ కార్యదర్శి



కొండపర్తి లింగన్న సంపత్, బజరంగ్ దల్ నగర సంయోజక్ దిగంబర్, సహసంయోజక్ అరవింద్, ఆరెల్లి జలంధర్, చక్రపాణి, బాలు అనిల్ కిరణ్, సురేష్, కార్తీక్, దుబాసి తిరుపతి పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ఆత్మీయ సన్మాన కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ

కరీంనగర్, మార్చి 4, (ప్రజాజ్యోతి): "కులగణన" కోసం తెలంగాణా రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసిన సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందన సభ ఈనెల 7న నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ (గోడ ప్రతులను) కరపత్రాలను సోమవారం కరీంనగర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా బీసీ కుల సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ బీసీల సమగ్ర అభివృద్ధి మరియు సంక్షేమం, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లతో పాటు బీసీల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే బీసీ కులగణన బిల్లుకు నాయకత్వం మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఈనెల 7వ తేదీన ఆత్మీయ అభినందన సన్మాన కార్యక్రమాన్ని కరీంనగర్ ఇందిరా గార్డెన్, పద్మనగర్ నందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల సభ్యులందరూ కూడా



స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల ఐక్యవేదిక, కన్వీనర్ వైద్యుల అంజన్ కుమార్ తో పాటు, పలు బీసీ కుల సంఘాల ప్రతినిధులు పురముల్ల శ్రీనివాస్, మెతుకు సత్యం, కర్ర రాజశేఖర్, రవి ముదిరాజ్, ఏ. కిరణ్ కుమార్, కేశపెద్ది శ్రీధర్ రాజు, బొల్లం లింగమూర్తి, వీర దేవేందర్ పటేల్, మీసా బీరయ్య, బీర్ల బీరయ్య, ఆది మల్లేశం నాంపల్లి శ్రీనివాస్, మహేందర్ రాజు, బోనాల శ్రీనివాస్, ఆలకుంట్ల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు

**జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**
**రాబోయే వేసవిలో త్రాగునీటి సమస్య రాకుండా ముందు జాగ్రత్త చర్యలు**
**చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగు నీరు అందించాలి**
**లారీల ద్వారా జరిగే అక్రమ ఇసుక రవాణా నియంత్రణకు చర్యలు తీసుకోవాలి**
**ఎన్టిపిసి మిలీనియం హాల్ లో నిర్వహించిన సర్వ సభ్య సమావేశంలో**
**పాల్గొన్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్**






జ్యోతి నగర్, (ప్రజా జ్యోతి), మార్చి– 04: ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రారంభించే కార్యక్రమాలు ప్రతి ఒక్క అర్హుడికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం ఎన్టిపిసి మిలీనియం హాల్ లో నిర్వహించిన జడ్పీ సర్వసభ్య సమావేశంలో జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ పాల్గొన్నారు. జడ్పీ సర్వసభ్య సమావేశంలో మిషన్ భగీరథ, వ్యవసాయ, జిల్లా సంక్షేమ, సాగు నీటి, మైనింగ్, పశుసంవర్ధక, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను ప్రతి అర్హుడికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఏఒక్క అర్హుడు సైతం ప్రభుత్వ పథకాల లబ్ధి పొందకుండా ఉండవద్దని ఆయన అధికారులకు సూచించారు. రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్సారెస్పీ డి 83, డీ 86 కాలువల కింద చివరి ఆరికట్టు వరకు సాగునీరు అందాలని, రైతుల పొలాలు ఎండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. గొర్రెల పంపిణీ పథకం క్రింద ప్రభుత్వం నుంచి తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఇప్పటికే డీడీలు చెల్లించి గొర్రెల యూనిట్ల రాని వారికి డిడీ సొమ్ము తిరిగి చెల్లించే ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీలలో జాతీయ ఉపాధి హామీ పనులు నిబంధన మేరకు కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు.జిల్లాలో ఉన్న ఇసుక డంపుల నుంచి లారీల ద్వారా అక్రమంగా ఇసుక రవాణాను నియంత్రించాలని అన్నారు. గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనులకు, పెద్దపల్లి జిల్లా నివాసుల సొంత అవసరాలకు ట్రాక్టర్ల ద్వారా మాత్రమే ఇసుక తీసుకువెళ్లే అవకాశం ఉందని, లారీల ద్వారా అక్రమ ఇసుక రవాణాను నియంత్రించాలని, డంపుల వద్ద సీసీ కెమెరాలు పరిశీలించి అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై చర్యలు తీసుకోవాలని జడ్పీ చైర్మన్ ఆదేశించారు. సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఓదెల జడ్పిటిసి గంట రాములు పలు అంశాల పై ప్రశ్నలు లేవనెత్తారు. జిల్లాలో నూతనంగా మినీ అంగన్వాడి కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు అయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్సారెస్పీ కింద ఆయకట్టు రైతులకు సాగునీరు అందించడంలో అధికారులు అలసత్వం వహించడం వల్ల పంటలు ఎండిపోతున్నాయని, అవసరమైన మేర సాగునీటిని వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. లారీల ద్వారా జిల్లాలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను వెంటనే అరికట్టాలని , ఇప్పటికే అక్రమంగా ఇసుక రవాణా తరలించుకుని వెళ్లిన లారీల వివరాలు సీసీ కెమెరాల ద్వారా సేకరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో 15 వ ఆర్థిక సంఘం నిధులు వినియోగించుకొని అవసరమైన ఇండ్లకు నూతన ట్యాప్ కనెక్షన్లు అందించాలని, రాబోయే వేసవికాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మిషన్ భగీరథ, ఇంట్రా పనుల నాణ్యత, చెల్లించిన బిల్లులు తదితర అంశాలపై విచారణ జరపాలని ఆయన కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల కింద చేపట్టే పనులు చట్ట ప్రకారం జరగాలని, గ్రామసభ నిర్వహించి పనులు గుత్తేదారులకు అప్పగించాలని ఆయన పేర్కొన్నారు. ఈ జడ్పీ సర్వసభ్య సమావేశంలో జడ్పీ సీఈవో కె.నరేందర్, జిల్లా అధికారులు, జెడ్పిటిసిలు,ఎంపీపీలు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో నిందితుని 10 సంవత్సరాల కట్టిన కారాగారా శిక్ష

**పదివేల రూపాయల జరిమానా.**

సిరిసిల్ల టౌన్: మార్చి 4(ప్రజా జ్యోతి)మైనర్ బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించిన కేసులో రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట్ మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన ఎనగందుల వెంకటి అనే వ్యక్తికి 10 సంవత్సరాల కఠినకారాగార జైలు శిక్షతో పాటు పదివేల రూపాయలు జరిమానా విధించిన ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ జడ్జి ఫర్ ఎక్సపెడిషస్ ట్రయల్ అండ్ డిస్పోషల్ అఫ్ రేప్ అండ్ ఫోక్సో యాక్ట్ కేస్స్ కోర్టు న్యాయమూర్తి న్. ప్రేమలత సోమవారం తీర్పు వెల్లడించినట్లు కొనరావుపేట్ ఎస్సై ఆంజనేయులు ఒక ప్రకటనలు తెలిపారు. వివరాలు ప్రకారం 2017 జూన్ 04 న నిజామాబాద్ గ్రామానికి చెందిన ఎనగందుల వెంకటి అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన మైనర్ బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించినట్లు బాలికకు సంబంధించిన కుటుంబ సభ్యులు కొనరావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా,కొనరావుపేట్ పోలీసులు ఫోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసి ఏనుగందుల వెంకట్ ని రిమాండ్కు తరలించి,అప్పటి కేసు విచారణ అధికారి రమేష్ నాయక్, విజయ్ కుమార్ సీఐ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు.అప్పటి ప్రస్తుత సిఎంఎస్ ఎస్.ఐ లు శ్రీకాంత్, శ్రవణ్, కోర్ట్ కానిస్టేబుల్ మోహన్ ,లతీఫ్ కోర్ట్ మానిటరింగ్ కానిస్టేబుల్ నరేందర్ 16 మంది సాక్షాలను కోర్టులో ప్రవేశపెట్టగా స్పెషల్ పీపీ పెంట శ్రీనివాస్ వాదించగా కేసు పూర్వపరాలను పరిశీలించిన ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ జడ్జి ఫర్ ఎక్సపెడిషస్ ట్రయల్ అండ్ డిస్పోషల్ అఫ్ రేప్ అండ్ పోక్సో యాక్ట్ కేస్స్ కోర్టు న్యాయమూర్తి న్. ప్రేమలత గారు నేరం రోజు కావడంతో నిందితునికి 10 సంవత్సరాల కఠిన కారగారా శిక్షతో పాటు పదివేల రూపాయలు జరిమన విధించినట్లు కొనరావుపేట ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం

సిరిసిల్ల టౌన్: మార్చి 4(ప్రజా జ్యోతి)రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో తెలంగాణ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వ పాత్ర తెలంగాణ కోసం బిజెపి నరేంద్ర మోడీ గత తొమ్మిది సంవత్సరాలుగా చేసినటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిరిసిల్ల అసెంబ్లీ కన్వీనర్ కారేడ్ల మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తంగళ్ళపల్లి మాజీ ఫ్యాక్స్ చైర్మన్ ఆసాని రామలింగారెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కలికోట కాళీ చరణ్, జూకంటి అఖిల్, ఇటుకల మహేందర్, కన్నె అరుణ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందాలి

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి), మార్చి– 04: జిల్లాలో ఎస్సారెస్పీ డీ 83 కాల్వ క్రింద చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంభందిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి జిల్లాలోని ఎస్సారెస్పీ కాలువలను సందర్శించి సాగునీటి విడుదల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముందుగా పెద్దపల్లి మండలం రంగాపూర్, కమాన్ పూర్ మండలం గుండారం , రామగిరి మండలం బేగంపేట గ్రామాల్లో ఉన్న డీ 83 కాలువలను సందర్శించి సాగునీటి విడుదల వివరాలను ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, నీరు వృధా కాకుండా సమర్థవంతంగా వినియోగిస్తూ ఆయకట్టుకు సాగునీరు అందించాలని, గతంలో మంచి ఫలితాలు అందించిన ఉత్తమమైన పద్ధతులను వినియోగించాలని కలెక్టర్ సూచించారు.డి 83 కాల్వ కింద 5వ తడి సాగునీటి విడుదలలో చివరి ఆయకట్టు ప్రాంతాలైన మంథనికి సాగునీరు అందకపోవడంతో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి చొరవచే మరింత నీరు విడుదల చేయడం జరిగిందని, ప్రస్తుతం సాగునీరు మంథని ప్రాంతానికి చేరిందని, రానున్న 18 గంటల పాటు వ్యవసాయ, నీటి పారుదల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ చివరి ఆయకట్టు వరకు పొలాలకు నీరు అందేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. రాబోయే రెండు తడులలో సైతం చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, రైతుల పొలాలు ఎక్కడా కూడా ఎండి పోకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, నీటిపారుదల శాఖ ఈఈలు మంథని – బల రామయ్య, పెద్దపల్లి –శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా పోలీస్ కార్యాలయాల సముదాయాన్ని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి

సిరిసిల్ల టౌన్: మార్చి 4(ప్రజా జ్యోతి) సిరిసిల్ల పట్టణంలోని బైపాస్ లో నూతనంగా నిర్మిస్తున్న జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లు సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం సిరిసిల్ల పట్టణంలోని బైపాస్ లో కొత్తగా నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ జిల్లా అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఎస్పీ ఛాంబర్, గ్రీవెన్స్ సెల్ హాల్, సిసి కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్స్, మీటింగ్ హాల్ ,రిసెప్షన్ కౌంటర్ జిల్లా కార్యాలయ వివిధ విభాగాలకు రూమ్స్ ను పరిశీలించి తుది దశలో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి గార్డెనింగ్,లైటింగ్ తో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, ప్రారంభోత్సవనికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వీరి వెంట మైనింగ్ ఏడీ రఘుబాబు, ఫైర్ ఆఫీసర్ వెంకన్న, డిఎస్పీ లు నాగేంద్రచారి, భీంశర్మ, మున్సిపల్ కమీషనర్ లావణ్య, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారి అన్సారీ, తహశీల్దార్ షరీఫ్ మోహినుద్దీన్, సి.ఐ లు రఘుపతి, కరుణాకర్,పోలీస్ హోసింగ్ బోర్డ్ ఏ. ఈ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## మసీదుల వద్ద సౌకర్యాలను కల్పించాలి

**పట్టణ ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో వినతి**



వేములవాడ, మార్చి 4, (ప్రజాజ్యోతి): ఈ నెల 12 నుండి ప్రారంభమయ్యే పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని వేములవాడ మున్సిపల్ పరిధిలోని అన్ని మసీదుల వద్ద తగు సౌకర్యాలను కల్పించాలని పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అక్రం ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి–రాజు, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అన్ని మసీదుల వద్ద చలువ పందిళ్ళు,హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని, రంజాన్ మాసంలో 24 గంటలు నీటి సరఫరా చేయాలని, కోతలు లేకుండా విద్యుత్తు , ముస్లిం స్మశానవాటికలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, ఈద్గాల వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టి అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన చైర్ పర్సన్, కమిషనర్ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మున్సిపల్ తరపున అన్ని ఏర్పాట్లు చేస్తామని పట్టణ ముస్లిం కమిటీ నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడు మహ్మద్ అక్రం, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు బాబున్,ముస్లిం కమిటీ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ వలి, మాజీ అధ్యక్షులు అంజద్ పాషా,మసీద్ అధ్యక్షులు షేక్ ఇమామ్, సర్వర్ పాష,అబ్దుల్ రజాక్, మహమ్మద్ బషీర్, అబ్దుల్ రఫీక్,ముస్లిం నాయకులు షేక్ యూసుఫ్, రహీం, కమిటీ సభ్యులు మతపెద్దలు పాల్గొన్నారు.